# 13

# స్థిర యాత్రికులు

## (ఎఫెసీయులకు 6:23, 24)

క్రైస్తవుడవడం ద్వారా మీరు జీవితంలో ఒక ఆశ్చర్యకరమైన యాత్రను ఆరంభించారు. ఈ లోకంలో తమను తాము "యాత్రికులు పరదేశులుగా" (హెబ్రీయులకు 11:13) చూసుకున్న విశ్వాస వీరులతో మనలను సంబంధిస్తూ వాక్యం చెప్తుంది. మీరు ఈ లోకాన్ని శాశ్వత నివాసంగా చూడడం లేదు. కాబట్టి మీరు ఈ లోకంలో యాత్రికులే! మీరు ఇక్కడ తాత్కాలికంగా ఉన్నారని దేవునితో నిత్యం ఉండేందుకు మీరు ఈ లోకాన్ని వదిలివెళ్ళాలని మీరు గుర్తించారు. పౌలు ఈ సత్యాన్ని గ్రహించి అందులో ఆదరణ పొంది "బ్రదుకుట క్రీస్తే చావైతేమేలు" అని అంటున్నాడు (ఫిలిప్పీయులకు 1:21).

ఈ పాఠాలను ముగించబోతూ, దేవునికి నమ్మకమైన అనుచరునిగా మిగిలియుండడం యొక్క అవసరతను గుర్తించండి. మీరు క్రీస్తును అంగీకరించినప్పుడు ప్రాపంచిక దృష్టిని, వైఖరిని విడిచిపెట్టారు. మీరింకను లోకం అందిస్తున్న సుఖాలను ఆనందించవచ్చు కానీ ఈ భౌతిక ఆశీర్వాదాలు మిమ్మల్ని ఆధీనంలో ఉంచుకోకూడదు. ఈ లోకంలోని ఆశీర్వాదములకంటే సత్య జీవితం ఎంతో ప్రధానం. యేసు ఇదే సత్యాన్ని చెప్తున్నారు. "ఆహారము కంటే ప్రాణమును, వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా" (లూకా 12:23).

మీరు దేవునికోసం పని చేస్తున్నప్పుడు దేవుని యెడల మీ తీర్మానం విషయమై రాజీపడాలని సాతాను మిమ్మల్ని శోధిస్తాడు. దేవునికి లోబడియుండాలన్నా మీ నిర్ణయాన్ని మార్చుకోకుండా జాగ్రత్తగా ఉండాలి. క్రైస్తవ్యంలో మీరు స్థిరంగా ఉండాలి. క్రైస్తవులు తమ తీర్మానం మరియు సమర్పణ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వాక్యం హెచ్చరిస్తుంది (చూడండి 1 పేతురు 5:8, 9; ప్రకటన 2:10).

### స్థిరంగా ఉండేందుకు ఆజ్ఞాపించబడియుండడం

మీరు క్రీస్తులో ముంచబడినప్పుడు పరిశుద్ధంగా జీవించేందుకు తీర్మానించుకున్నారు. మీ ప్రతి క్రియ, ఆలోచన, నిర్ణయం దేవుని మీదనే ఉండాలి. ఈ లోకంలో ఆత్మీయపోరాటం చేస్తున్నప్పుడు మీ పరిశుద్ధ జీవితంమీద పోరాటం జరుగుతుంది. మీ జీవితంలో ఎన్నో సందర్భాలలో మీరు వెనుదిరగకూడదు (రోమీయులకు 5:3; ఎఫెసీయులకు 3:13; 2 థెస్సలొనీయకలకు 1:4). దేవుని సత్యమునకు పూర్తిగా సమర్పించుకొనని క్రైస్తవులను చూచి నిరుత్సాహపడకు (చూడండి తీతుకు 1:16); సాతానుడి దురాత్మలు దాడిచేస్తున్నప్పుడు శ్రమలకు కృంగిపోవద్దు (చూడండి అపొస్తలుల కార్యములు 18:5–10).

తన పిల్లలు తమ తీర్మానాలు వదిలివేసేందుకు శోధింపబడతారని దేవునికి తెలుసు. కొంతమంది తమ క్రైస్తవ యాత్రను ఆరంభించి శోధన రాగానే పాపములో పడి దేవునియెడల తమ తీర్మానం విషయంలో రాజీపడిపోతారు (చూడండి 2 తిమోతి 4:10; హెబ్రీయులకు

10:24–26). క్రైస్తవులకు అత్యవసర ఆజ్ఞ ఇయ్యబడంది "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి స్థిరులను, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (1 కొరింథీయులకు 15:58). "స్థిరులు" అన్న పదం ఒక స్థానంలో కదలకుండ స్థిరంగా ఉండిపోవడం అన్న అర్థాన్నిస్తుంది. దీని మూల పదం సత్యము యొక్క పునాదిని సూచిస్తుంది (చూడండి 1 తిమోతి 3:15). సత్యము నిత్యత్వములో స్థిరమైనట్లు విశ్వాసి దేవుని మొత్తం యెడల తన తీర్మానంలో స్థిరపడియుండాలి.

## స్థిరత్వం యొక్క ఆశీర్వాదాలు

దేవుని ఆజ్ఞలకు లోబడియుండునట్లు స్థిర తీర్మానం కలిగియుండడం అంత సులభం కాదు. మీరు పోరాటంలో ఉన్నారని గుర్తుంచుకోండి (ఎఫెసీయులకు 6:10–22). తనకు లోబడియున్నవారు తమ తీర్మానం విషయంలో రాజీపడేలా సందర్భాలు వస్తాయని దేవునికి తెలుసు. ఈ ప్రమాదం గురించే "*ఇరుకు* ద్వారమున ప్రవేశింప పోరాడుడి" అని యేసు అన్నారు (లూకా 13:24).

ఎఫెసీ పత్రిక చివరి భాగంలో క్రైస్తవులు తమ తీర్మానం, సమర్పణ విషయంలో స్థిరులై యుండేందుకు నాలుగు ఆశీర్వాదాలు యివ్వబడ్డాయి. లోకం వైపు తిరగాలన్న బలమైన శోధనలు వచ్చినా దేవుని యందు నమ్మకంగా యుండునట్లు ఈ ఆశీర్వాదాలు ఉపయోగపడతాయి.

*ఆశీర్వాదము 1: సహవాసం నుండి సమాధానము* (23ఎ వచనం). సమాధాన ఆశీర్వాదం ఎఫెసీయులకు 2:14, 15లో చర్చించబడింది. మీరు క్రైస్తవులైనప్పుడు దేవునితో సమాధాన పరచబడ్డారు. దేవునితో సమాధాముపచబడిన తరువాత మీరు దేవుని కుటుంబ సభ్యులయ్యారు (సంఘం). దేవునిలో సమాధాపరచబడి జీవించడం అనేది గొప్ప ఆశీర్వాదం. ఎందుకంటే మీరికమీదట దేవుని ఉగ్రతకు భయపడనక్కర్లేదు. మీరు సమాధానముతో జీవిస్తున్నప్పుడు ప్రార్థనలో దేవుని "అబ్బా తండ్రీ!" అని పిలిచే అవకాశమియ్యబడంది (చూడండి రోమీయులకు 8:15; గలతీయులకు 4:6). క్రైస్తవునిగా మీరు మీ తోటివారితో సమాధానముగా జీవించే ఆశీర్వాదము పొందుకున్నారు. మీరు విశ్వాసులు కాకముందు మీరు స్వార్థప్రియులై సొంత ఆలోచనలు కొనసాగించారు. మిమ్మల్ని మీరు ఇప్పుడు ఉపేక్షించుకొని క్రీస్తు వలె ఇతరులకు పరిచర్య చేస్తున్నారు (చూడండి ఫిలిప్పీయులకు 2:3–11). క్రైస్తవుడు "సమాధానాధిపతియైన" (యెషయా 9:6). క్రీస్తుని ఆజ్ఞలను అనుసరిస్తున్నాడు. కాబట్టి దేవునితోనూ, ఇతరులతోనూ, తనలోనూ సమాధానం కలిగియున్నాడు.

నిత్య సమాధానాన్ని ఇచ్చేందుకు క్రీస్తు వచ్చాడు. క్రీస్తు జనన సమయములో "మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగును గాక." అని దేవదూతలు ప్రకటించారు (లూకా 2:14; KJV). తానిచ్చు సమాధానం "లోకమిచ్చు సమాధానము" వంటిది కాదు అని క్రీస్తు ప్రకటించారు (యోహాను 14:27). దేవుని ఆజ్ఞలకు విధేయులై వాటిని స్థిరంగా అనుసరించువారు ఈ లోకాన్ని విడిచి తమ ప్రయాణముల నుండి విశ్రాంతి పొందుతారు (ప్రకటన 14:13). క్రైస్తవునిగా మీకు ఈ సమాధానము ఉంది. మీ తీర్మానములో స్థిరులై యుంటే నీతి సహవాసం వలన సమాధానమును మీరు కొనసాగిస్తారు.

*ఆశీర్వాదము 2: కుటుంబ బాంధవ్యం నుండి ప్రేమ* (23బి వచనం). 1960 దశకం చివరలో "ప్రపంచానికి ఇప్పుడేం కావాలి" అన్న పాట ప్రాచుర్యం పొందింది. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి ఒకరి నుండి ఒకరికి "ప్రేమ, మధుర ప్రేమ" అవసరం అని ఈ పాట చెప్పింది. ప్రజల హృదయాల్లో ప్రేమను గురించిన ఆశను ఈ పాట రేకెత్తించింది. ఎవరో ఒకరు తనను ప్రేమిస్తున్నారన్న విషయాన్ని ప్రతివారు గ్రహించాలి.

అనేకమంది ఈ ప్రేమ కోసం దొరకని స్థలంలో వెదుకుతుంటారు. ఈ లోకం నిజమైన సమాధానాన్ని లేదా నిజమైన ప్రేమను అందిచలేదు. లోకం అందించే ప్రేమ మరియు దేవుడందించే ప్రేమలకు మధ్య వ్యత్యాసాన్ని పౌలు ఎఫెసీయులకు 2:3–5లో వివరిస్తున్నాడు.

దేవుని కుటుంబంలో చేర్చబడడం ద్వారా మీరు నిజమైన ప్రేమను పొందుతారు. ఆయన శిష్యుల మధ్యనున్న ప్రేమను బట్టి ఆయన సంఘం గుర్తించబడాలని క్రీస్తు ఉద్దేశించాడు. (యోహాను 13:34, 35). క్రైస్తవ ఎదుగుదలకు సహోదరులలోవుండే నిజమైన ప్రేమే గుర్తు అని క్రైస్తవులకు చెప్పబడింది (1 కొరింథీయులకు 12:31; 13:13). ప్రభువు యొక్క సంఘ సభ్యులుగా మీరు దేవుని ప్రేమతో ఒకరినొకరు ప్రేమించాలి. మీరు క్రైస్తవులు కాబట్టి ఇతరులు మిమ్మును ప్రేమించకపోయినా మీరు ప్రేమించబద్ధులై యున్నారు. ఇతరులు మిమ్ములను ఎలా బాధించినా మీరు వారిని ప్రేమించడం అనేది ఒక గొప్ప ఆశీర్వాదం.

మీరు లోకంలోనున్నవారికి ఏదైనా చేస్తేనే లేదా వారికోసం ఏదైనా చేయగలరనుకుంటేనే వారు మిమ్మును ప్రేమిస్తారు. లోకం ప్రేమను ఒక లోపాయికారి వస్తువుగా చూస్తుంది. కానీ క్రైస్తవ్యంలో ఆ లోపాయికారి తనాన్ని తీసివేస్తుంది, పరిచర్య చేసేదిగా ప్రేమ కనబడుతుంది.

ప్రేమను చూపుతున్నప్పుడు, క్రైవుడు దేవుని పోలియుండేందుకు ప్రయత్నిస్తున్నాడు (చూడండి మత్తయి 5:44–48). మీరు దేవున్ని ప్రేమిస్తూ ఇతరులకు పరిచర్య చేస్తునప్పుడు మీ హృదయంలో ఎంతో సంతృప్తి ఉంటుంది. క్రైస్తవ ప్రేమను ఇతరుల యెడల చూపించేందుకు మీరు స్థిరులై యుండాలి. మీరు పగతీర్చుకునేందుకు, కోపపడేందుకు, ద్వేషించేందుకు శోధింపబడినా మిమ్మల్ని ప్రేమించిన విధంగానే మీరు ఇతరులను ప్రేమించాలన్న మీ తీర్మానానికి స్థిరంగా కట్టుబడియుండాలి (చూడండి కొలొొస్సయలకు 3:12–14). ఇతరులను ప్రేమించేందుకు మీరు కట్టుబడియుంటేనే "క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయంలలో నిలిచియుంటుంది" (కొలొొస్సయులకు 3:15ఎ).

లోకంలోనున్న వారందరికంటెను అత్యధిక ఐక్యూ (intelligence quotient) కల వ్యక్తిగా మార్లిన్ వాస్ సావంత్ గిన్నిస్ రికార్డులలో ఎక్కింది. "ఆస్క్ మార్లిన్" అనే వారపు శీర్షికను ఆమె నడుపుతుంది. ఒకసారి ఆమె నిర్వహించే శీర్షికలో "మీకు ఇంత వరకు వచ్చిన అభినందనలన్నిటిలో ఏది మంచి అభినందన?" అన్న ప్రశ్న రాగా ఆమె ఇలా వ్రాసింది: నాకింత వరకు వచ్చిన అభినందన, ప్రశంసల్లో అత్యుత్తమమైనవి మూడు పదాలు: "ఐ లవ్ యూ."[1] దేవుని ప్రేమ ఈ లోకానికంతటికి ఇయ్యబడంది. కానీ లోకం ఆ ప్రేమను తిరస్కరంచింది. క్రైస్తవుడు దేవుని ప్రేమను అంగీకరంచి ఇతరులను మాట మరియు కార్యం ద్వారా ప్రేమించడం ద్వారా ఆ దేవుని ప్రశంసను ఇతరులకు అందిస్తున్నాడు. క్రైస్తవునిగా మీరు దేవుని ప్రేమను ఇరులకు అందించాలి.

*ఆశీర్వాదం 3: విశ్వాసము ద్వారానైన ఆత్మ విశ్వాసం* (23బి వచనం). దేవునికి

నమ్మకస్థులైయుండడం మరియు విశ్వాసములో నడవడం ద్వారా కలిగే ఫలితాలను పౌలు వివరిస్తున్నాడు (ఎఫెసీయులకు 1:1, 2; 2:8–10). మీరిప్పుడు క్రైస్తవులు, ఈ లోకం లోని సమస్యలన్నిటి కంటే దేవుని శక్తే బలం కలదిగా గుర్తించారు. కాబట్టి మీకు మంచి ఆత్మ విశ్వాసం ఉంది. పౌలు ఈ ఆత్మ విశ్వాసాన్ని ఇలా చెప్తున్నాడు "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13). పౌలు యొక్క ధైర్యం దేవుడు తనకు ఆయన ఏం చేయగలడన్న దానిపై కూడాను! "దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీయులకు 4:19). మీ జీవితంలోని ఆందోళన, చింత మీ విశ్వాసాన్ని బలహీనపరుస్తాయి. ప్రార్థనలో ఎడతెగక యుండడం ద్వారా వాటిని అధిగమించగలరు (ఫిలిప్పీయులకు 4:4–9). సర్వశక్తుడైన దేవుని యందు విశ్వాసముంచుట ద్వారా మీకు మంచి ధైర్యం కలుగుతుంది (చూడండి కీర్తనలు 71:5; సామెతలు 3:26; 14:26). మీరు స్థిరంగా ఉన్నంత కాలం ఆశీర్వదించబడుతుంటారు.

విశ్వాస ధైర్యాన్ని వివరించే మంచి వాక్యభాగం హబక్కూకు 3:17–19లో కనబడుతుంది. ఎన్నో విపత్తులు లోకనిరీక్షణలను క్రుంగదీశాయి. యిట్టి విపత్తులు ఉన్నప్పటికి ప్రవక్తయైన హబక్కూకు దేవునియందలి విశ్వాసాన్ని కోల్పోలేదు. "నేను యెహోవా యందు ఆనందించెదను. నా రక్షణకర్తయైన నా దేవుని యందు నేను సంతోషించెదను. ప్రభువగు యెహోవాయే నాకు బలము. ఆయన నా కాళ్ళను లేడి కాళ్ళవలె చేయును. ఉన్నత స్థలముల మీద ఆయన నన్ను నడువ చేయును." విధేయత, సమర్పణ ద్వారా కలిగే ధైర్యాన్ని క్రైస్తవులు పంచుకోవాలి.

*ఆశీర్వాదం 4: విశ్వాస్యత ద్వారానైన కృప* (24వ వచనం). ఎఫెసీ పత్రిక దేవుని కృపతో ఆరంభమై దేవుని కృపతోనే ముగుస్తుంది. దేవుని ఆజ్ఞలకు విధేయులైన వారిని ఆయన తన కృప ద్వారా సంరక్షిస్తాడు. అయితే మన పని ఏంటంటే ఆయనలో స్థిరంగా ఉండి, ఆయన్ను అనుసరింప వెనుదీయకూడదు. తద్వారా ఆయన కృపకు పాత్రులమవుతాము. క్రైస్తవుడు అపనమ్మకంగా ఉండం ద్వారా ప్రభుని ప్రేమకు పాత్రుడు కాలేడు (ఎఫెసీయులకు 5:5, 6). కానీ ఆయన ఆజ్ఞను అనుసరించువాడు సమృద్ధియైన ఆశీర్వాదాలను పొందుకుంటాడు.

దేవుని కృప మిమ్మల్ని పాపం నుండి విడిపించి రక్షణా నిశ్చయతను ఇస్తుంది. "వెలుగు యందు నడవడం" ద్వారా కృప కలుగుతుందని యోహాను వివరిస్తున్నాడు (1 యోహాను 1:7–10). మీరు చీకటిని విడిచి వెలుగు సంబంధులుగా ఉండాలి (ఎఫెసీయులకు 5:8).

### ముగింపు విషయాలు

"మీరిప్పుడు క్రైస్తవులు" అన్న పుస్తకంలో దేవునికి విధేయులై యుండడంలో స్థిరంగా ఉండువారి ఆశీర్వాదాలను జేమ్స్. డి. బేల్స్ఇస్తున్నాడు:

- ప్రార్థన
- జీవితంలో లక్ష్యం
- జీవించేందుకు, మరణించేందుకు విశ్వాసం
- దైవిక సహవాసులు
- సమృద్ధియైన జీవితం
- సంతృప్తికర ఆరాధన

- మంచి ఆరోగ్యకర అలవాట్లు.[2]

దేవుని మార్గోపదేశం ద్వారా విశ్వాస యాత్రను ఆరంభించిన మీకు ఈ ఆశీర్వాదాలు ఉంట ాయి. మీ మారుమనస్సు మిమ్ములను సాతాను రాజ్యంనుండి దేవుని రాజ్యంలోకి చేర్చుతుంది. మీ రక్షణ ద్వారా లోకానికి భిన్నమైన జీవితాన్ని కలిగియుంటారు. లోకరీతిగా మరణించి దేవునిలో జీవం కలిగియుంటాము. ఈ నూతన శైలిలో దేవుని చిత్తానికి సమర్పించు కోవడం అవసరం. మీరు పరిశుద్ధ పర్చబడియున్నారు. మీ ఆలోచనలోను, క్రియలోను, కార్యం ద్వారా మీరు దేవున్ని మహిమపరచాలి.

క్రైస్తవుడుగా ఉండడం ఎంతో ధన్యత. అది దేవుని వరం ఆయన ప్రేమకు ఫలితం. దీన్నినుండి వైదొలగకండి. ఇవి చేసేందుకు తీర్మానించుకోండి: (1) కష్ట సమయాల్లోను దేవుని ఆజ్ఞలను అనుసరించండి. (2) మీ క్రైస్తవ విధులను నెరవేర్చండి. (3) మీ యథార్థతను కాపాడుకోండి.

---

సూచనలు

[1]Marilyn vos Savant, “Ask Marilyn,” *Parade* (10 May 1998): 10. [2]James D. Bales, *You Are a Christian Now* (Dallas: Eugene Smith, n.d.), 91-100.